జాతర పోస్టర్ ఆవిష్కరణ

జాతర పోస్టర్ ఆవిష్కరిస్తున్న మంత్రి సీతక్క

దుమ్ముగూడెం, ఫిబ్రవరి 9: మండలంలోని మారాయిగూడెంలో ఈ నెల 27న సమ్మక్క-సారలమ్మ జాతర జరుగనున్నది. ఈ సందర్భంగా నిర్వాహకులు శుక్రవారం భద్రాచలం ఎమ్మెల్యే తెల్లం వెంకట్రావుతో కలిసి హైదరాబాద్‌కు వెళ్లి రాష్ట్ర పంచాయతీరాజ్‌శాఖ మంత్రి ధనసరి సీతక్కను కలిశారు. జాతరకు రావాలని ఆహ్వాన పత్రిక అందించారు. అనంతరం మంత్రి సీతక్క జాతర పోస్టర్లను ఆవిష్కరించారు. దేవర బాలలు సోడి శాంతమ్మ, అచ్చమ్మ, తిమ్మ శాంతమ్మ, కమిటీ సభ్యులు అపకా వీర్రాజు, శ్రీను, సలీం, వీరభద్రం, ఉబ్బా సుస్మిత పాల్గొన్నారు.

రామయ్యకు సర్వాంగ స్వర్ణ కవచాలంకరణ

భద్రాచలం, ఫిబ్రవరి 9: భద్రాచలం సీతారామచంద్రస్వామి ఆలయంలోని మూలవరులను శుక్రవారం అర్చకులు బెంగళూరుకు చెందిన భక్తులు రూ.5 కోట్లతో తయారు చేయించి సమర్పించిన సర్వాంగ స్వర్ణ కవచాలను అలంకరించారు. సుప్రభాత సేవ, ఆరాధన, ఆరగింపు, సేవాకాలం వంటి నిత్య పూజలు చేశారు. అనంతరం కల్యాణ మూర్తులను బేడా మండపానికి తీసుకొని సంప్రదాయబద్ధంగా నిత్యకల్యాణ వేడుక నిర్వహించారు. కల్యాణ దాతలకు స్వామివారి ప్రసాదాలు, శేష వస్త్రాలు అందజేశారు.

శతాబ్ది ఉత్సవాలకు అంకురార్పణ

యాగం చేస్తున్న అర్చకులు

భద్రాచలం, ఫిబ్రవరి 9: పట్టణంలోని అన్నపూర్ణ సమేత రామలింగేశ్వరుని ఆలయంలో శుక్రవారం అర్చకులు శతాబ్ది వార్షికోత్సవాలకు అంకుర్పారణ చేశారు. మూడు రోజుల పాటు జరుగనున్న ఈ వైదిక కార్యక్రమాల్లో తొలిరోజు యాగం, మహా గణపతి పూజ, ప్రాయశ్చిత్తం, గోపూజ, పంచగవ్య ప్రాశనం, దీక్షా ధారణ, యాగశాల ప్రవేశం, అఖండ స్థాపన చేపట్టారు. త్రయాహ్నిక దీక్షా విధానంలో ఉత్సవాలు నిర్వహిస్తామని ఆలయ చైర్మన్ కాపా రామసీతమ్మ తెలిపారు. శనివారం గోపూజ, సుబ్రహ్మణ్య, అయ్యప్పస్వాములకు విశేష పూజలు చేస్తామన్నారు. ఆదివారం రామలింగేశ్వరునికి అభిషేకం, మూలమంత్ర హోమం నిర్వహిస్తామన్నారు.

'అభివృద్ధి పనుల పెండింగ్ బిల్లులు విడుదల చేయాలి'

పాల్వంచ రూరల్, ఫిబ్రవరి 9: మండలవ్యాప్తంగా అభివృద్ధి పనుల పెండింగ్ బిల్లులను విడుదల చేయాలని ఎంపిటీసీలు డిమాండ్ చేశారు. పట్టణంలోని మండల పరిషత్ సమావేశంలో శుక్రవారం ఎంపీపీ మడి సరస్వతి అధ్యక్షతన నిర్వహించిన సర్వసభ్య సమావేశంలో మాట్లాడారు. తహసీల్దార్ నాగరాజు, ఎంపీడీవో అప్పారావు, ఎంపీవో నారాయణ పాల్గొన్నారు.

కష్టపడి చదివితే ఉత్తమ ఫలితాలు

భద్రాచలం, ఫిబ్రవరి 9: విద్యార్థులు కష్టపడి చదివి ఉత్తమ ఫలితాలు సాధించొచ్చని ఐటీసీ పీఎస్‌పీడీ జనరల్ మేనేజర్ హెచ్‌ఆర్ పి.శ్యాంకిరణ్ అన్నారు. భద్రాచలంలోని గిరిజన గురుకుల కళాశాల ప్రాంగణంలో శుక్రవారం ప్రిన్సిపల్ మెండెం దేవదాస్ అధ్యక్షతన నిర్వహించిన కెరీర్ గైడెన్స్ అవగాహన కార్యక్రమంలో ఆయన మాట్లాడారు.

పీఆర్‌టీయూ ఆవిర్భావ దినోత్సవం

ఆవిర్భావ వేడుకల్లో పాల్గొన్న ఉపాధ్యాయులు

కొత్తగూడెం ఎడ్యుకేషన్, ఫిబ్రవరి 9 : పీఆర్‌టీయూ టీఎస్ 53వ ఆవిర్భావ దినోత్సవాన్ని జిల్లాకేంద్రంలోని ఆ సంఘం కార్యాలయంలో శుక్రవారం ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా జిల్లా అధ్యక్షుడు డి.వెంకటేశ్వరరావు మాట్లాడుతూ ఉపాధ్యాయుల సంక్షేమానికి అనునిత్యం కృషిచేస్తున్న ఏకైక సంఘం పీఆర్‌టీయూ అని, ఎన్నో జీవోలు సాధించిన చరిత్ర సంఘానికి ఉందన్నారు. కార్యక్రమంలో జిల్లా ప్రధాన కార్యదర్శి రవి, రాష్ట్ర బాధ్యులు సంజీవ్ రావు, సాయిబాబు, దేవాసింగ్, జి.వెంకటేశ్వర్లు, సాల్మన్, రాంరెడ్డి, సుధారాణి, జహంగీర్ షరీఫ్, నర్సయ్య, దుర్గారాశి, బేబిరాణి, శ్రీనివాసరావు, చంద్రశేఖర్, రంజాన్ మియా, చంద్రశేఖర్, శ్రీకాంత్, సఫీ, హీరాలాల్, స్వామి, పూర్ణయ్య, కళావతి, ఆరిఫ్, లక్ష్మణ్ పాల్గొన్నారు.

టేకులపల్లి, ఫిబ్రవరి 9 : పీఆర్‌టీయూ మండలశాఖ ఆధ్వర్యంలో 53వ ఆవిర్భావ దినోత్సవ వేడుకలు ఘనంగా నిర్వహించారు. శుక్రవారం మండలశాఖ ఆధ్వర్యంలో నిర్వహించిన కార్యక్రమానికి ఎంపీడీవో వీరబాబు, అసోసియేట్ జిల్లా అధ్యక్షుడు పూనెం నర్సయ్య పాల్గొని మాట్లాడారు. కాంగ్రెస్ ప్రభుత్వం ఎన్నికల హామీలను త్వరగా అమలుచేయాలని కోరారు. నాయకులు రవీందర్, విజయనిర్మల, ప్రసాద్, మోతిలాల్, బాలు, సంతు, పార్వతి, బాలాజీ, మంగీలాల్, రాజేశ్‌ఖన్నా, ఇస్తేరమ్మ, పద్మ పాల్గొన్నారు.

పాల్వంచలో టేకు పట్టివేత

పాల్వంచ, ఫిబ్రవరి 9 : అక్రమంగా తరలిస్తున్న కలప వాహనాన్ని ఫారెస్టు అధికారులు పాల్వంచ పట్టణంలో శుక్రవారం పట్టుకున్నారు. దుమ్ముగూడెం నుంచి ఖమ్మానికి దాదాపు రూ.3 లక్షల విలువైన టేకు కలపను తరలిస్తుండగా తనిఖీల్లో భాగంగా పట్టుకొని స్వాధీనం చేసుకున్నారు. టేకు కలపను తరలిస్తున్న మరో వాహనాన్ని కూడా పట్టుకొని డిపోకు తరలించారు.

'మహబూబాబాద్ ఎంపీ టికెట్ నాదే..'

టేకులపల్లి, ఫిబ్రవరి 9 : గతంలో కేంద్ర మంత్రిగా ఉన్న సమయంలో ఈ ప్రాంతాన్ని ఎంతో అభివృద్ధి చేశాను, వచ్చే పార్లమెంట్ ఎన్నికల్లో మహబూబాబాద్ ఎంపీ టిక్కెట్ నాదే అని మాజీ కేంద్ర మంత్రి బలరాం నాయక్ అన్నారు. శుక్రవారం స్థానిక పార్టీ కార్యాలయంలో విలేకర్ల సమావేశంలో ఆయన మాట్లాడారు. అనంతరం టేకులపల్లిలో కనకయ్య ప్రీమియర్ లీగ్ టోర్నీని సందర్శించారు. కార్యక్రమంలో నాయకులు భూక్యా దేవనాయక్, గుండా నరసింహారావు, నర్సింగ్ లక్ష్మయ్య, కె. నర్సయ్య, బోడ సరిత, రెడ్యా, సంజయ్, మంగీలాల్ పాల్గొన్నారు.

మన రాష్ట్రం మన పత్రిక
నమస్తే తెలంగాణ
నమస్తే తెలంగాణ దినపత్రికలో
చందా కొరకై మరియు పత్రికా పంపిణీలో
ఏమైన సమస్యలు ఉంటే సంప్రదించగలరు
సెల్ : 9182777073
నమస్తే తెలంగాణ దినపత్రికలో అన్ని రకాల
ప్రకటనలు (అడ్వర్టైజ్‌మెంట్స్) కొరకు సంప్రదించగలరు
సెల్ : 9182777616

పకడ్బందీగా 'మహాలక్ష్మి' దరఖాస్తుల విచారణ

కలెక్టర్ ప్రియాంక ఆల

పరిశీలిస్తున్న కలెక్టర్ ప్రియాంక ఆల

కొత్తగూడెం అర్బన్, ఫిబ్రవరి 9 : ప్రజాపాలన కార్యక్రమంలో 'మహాలక్ష్మి' పథకం కోసం ప్రజలు చేసుకున్న దరఖాస్తుల విచారణ ప్రక్రియ పకడ్బందీగా జరుగుతున్నదని కలెక్టర్ ప్రియాంక ఆల తెలిపారు. శుక్రవారం కొత్తగూడెం మున్సిపాలిటీ 8వ వార్డులో జరుగుతున్న దరఖాస్తులు విచారణ ప్రక్రియను ఆమె తనిఖీచేశారు. మహాలక్ష్మి పథకం కింద రూ.500కే ప్రభుత్వం గ్యాస్ సిలిండర్‌ను అందించనున్న నేపథ్యంలో దరఖాస్తుల విచారణ వేగంగా జరుగుతున్నట్లు చెప్పారు. ఈ నెల 10వ తేదీ వరకు విచారణ ప్రక్రియ పూర్తి చేసేందుకు ప్రతి గ్రామ పంచాయతీకి నాలుగు టీములు, మున్సిపల్ వార్డుకు ఇద్దరిని నియమించి ఆన్‌లైన్ చేస్తున్నట్లు తెలిపారు. విచారణకు వచ్చే టీములకు ప్రజలు గ్యాస్ ఏజెన్సీ పేరు, వినియోగదారుడి నంబర్, రేషన్‌కార్డు నంబర్ లాంటి వివరాలను అందజేయాలన్నారు. అర్హులందరికీ లబ్ధి చేకూర్చాలనే ఉద్దేశంతో ప్రభుత్వం ప్రత్యేక యాప్‌ను రూపొందించినట్లు పేర్కొన్నారు. ఎంపీడీవోలు, తహసీల్దార్లు, మున్సిపల్ పరిధిలో కమిషనర్లు నిరంతర పర్యవేక్షణ చేయాలని ఆదేశించారు. మున్సిపల్ ప్రత్యేకాధికారి అర్జున్, కమిషనర్ రఘు, తహసీల్దార్ పుల్లయ్య, ఈడీఎం విజయసారథి, కౌన్సిలర్ జమలయ్య పాల్గొన్నారు.

గిరిజన విద్యార్థుల సేవాదృక్పథం హర్షణీయం

భద్రాచలం, ఫిబ్రవరి 9: గిరిజన విద్యార్థుల సేవా దృక్పథం అభినందనీయమని, హర్షణీయమని ఐటీడీఏ పీవో ప్రతీక్ జైన్ అన్నారు. ట్రైబల్ వెల్ఫేర్ డీడీ మణెమ్మ, మణుగూరు డిగ్రీ కళాశాల ప్రిన్సిపాల్ శ్రీనివాస్ భద్రాచలంలోని పీవో కార్యాలయంలో పీవోను కలిసి ఎన్ఎస్ఎస్ కార్యక్రమానికి సంబంధించిన ఆహ్వాన పత్రికను అందించారు. 70 మంది విద్యార్థులు వలంటీర్లుగా అశ్వాపురం మండలం గొందిగూడెంలో ఈ నెల 13 నుంచి 18 వరకు ఉండి గ్రామస్తులతో కలిసి పలు సేవా కార్యక్రమాల్లో పాల్గొంటారని పీవోకు తెలిపారు. ఈ సందర్భంగా పీవో ప్రజలకు సేవ చేసేందుకు ముందుకొచ్చిన విద్యార్థులను అభినందించారు.

వైద్య ఖర్చులకు సాయం

మణుగూరు టౌన్, ఫిబ్రవరి 9: మణుగూరుకు చెందిన షణ్ముఖ అనే బాలుడు తలసేమియాతో బాధపడుతున్నాడు. బాలుడి వైద్యం ఖర్చుల కోసం కుటుంబ సభ్యులు ఇబ్బంది పడుతున్నారని తెలిసి భరోసా వెల్ఫేర్ సొసైటీ సభ్యులు రూ.50 వేలు సమకూర్చారు. సింగరేణి మణుగూరు ఏరియా సింగరేణి జీఎం దుర్గం రామచందర్ ద్వారా శుక్రవారం సాయం అందించారు.

16న బంద్‌ను విజయవంతం చేయండి

కొత్తగూడెం అర్బన్, ఫిబ్రవరి 9: కేంద్ర ప్రభుత్వం అనుసరిస్తున్న కార్మిక వ్యతిరేక విధానాలను నిరసిస్తూ ఈ నెల 16న భారత్ బంద్‌ను విజయవంతం చేయాలని జడ్పీ చైర్మన్ కంచర్ల చంద్రశేఖర్ పిలుపునిచ్చారు. కొత్తగూడెంలోని క్లబ్‌లో శుక్రవారం అఖిలపక్ష సమావేశంలో మాట్లాడారు. కాసాని అయిలయ్య, అన్నవరపు కనకయ్య, నీగా సీతారాములు, ముద్దా భిక్షం పాల్గొన్నారు.

'సక్రమంగా లేని దరఖాస్తులపై సర్వే చేయండి'

ఆన్‌లైన్ ప్రక్రియను పరిశీలిస్తున్న డీసీఎస్‌వో రుక్మిణి

అశ్వారావుపేట/ అశ్వారావుపేట టౌన్, ఫిబ్రవరి 9: మండలంలో ప్రజాపాలన గ్రామసభల్లో స్వీకరించిన దరఖాస్తుల్లో 3,624 సక్రమంగా లేవని డీసీఎస్‌వో రుక్మిణి అన్నారు. వాటిని తీసుకొని దరఖాస్తుదారుల ఇళ్లకు వెళ్లి సర్వే చేయాలని సిబ్బందిని ఆదేశించారు. ఆ సర్వేలో సేకరించిన వివరాలను ప్రజాపాలన యాప్‌లో నమోదు చేసి సరి చూసుకోవాలని సూచించారు. అశ్వారావుపేట గ్రామ పంచాయతీ కార్యాలయంలో జరుగుతున్న ప్రజాపాలన దరఖాస్తుల సర్వే వివరాలు, ఆన్‌లైన్ నమోదు ప్రక్రియను శుక్రవారం ఆమె పర్యవేక్షించారు. ఈ సందర్భంగా దరఖాస్తుదారులు ఇచ్చిన వివరాలు రేషన్, గ్యాస్ వివరాలతో సరిపోవడం లేదని అన్నారు. వీటిపై సమగ్రంగా సర్వే చేసి యాప్‌లో సరిచేయాలని సూచించారు. అనంతరం ఆమె విలేకరులతో మాట్లాడుతూ.. మండల వ్యాప్తంగా ప్రజాపాలన గ్రామసభల్లో 18,707 దరఖాస్తులు అందాయని, వాటిని పరిశీలించి ఆన్‌లైన్ చేయగా 3,624 దరఖాస్తులు సక్రమంగా లేవని అన్నారు. 15,240 దరఖాస్తుల్లో అదనపు దరఖాస్తులను తొలిగించగా 15,047 దరఖాస్తులు అర్హత ఉన్నట్లు గుర్తించామని అన్నారు. వీటిలో 8,318 దరఖాస్తులు రేషన్‌కార్డు, 4,694 దరఖాస్తుల్లో గ్యాస్ వివరాలు సక్రమంగా ఉన్నాయని చెప్పారు. దరఖాస్తులో తప్పులను సర్వేలో గుర్తించి ప్రజాపాలన యాప్‌లో తిరిగి నమోదు చేస్తున్నామని తెలిపారు. ఈవో హరికృష్ణ, సర్వే సిబ్బంది పాల్గొన్నారు.

గంజాయి పట్టివేత

కొత్తగూడెం క్రైం, ఫిబ్రవరి 9: అక్రమంగా తరలిస్తున్న గంజాయిని వాహన తనిఖీల్లో భాగంగా వన్‌టౌన్ పోలీసులు శుక్రవారం పట్టుకున్నారు. కొత్తగూడెం వన్‌టౌన్ ఇన్స్పెక్టర్ ఎం.కరుణాకర్ ఆ వివరాలు వెల్లడించారు. కొత్తగూడెం బస్టాండ్ సెంటర్‌లో ఎస్సై విజయ తన సిబ్బందితో వాహన తనిఖీలు నిర్వహిస్తుండగా ఓ కారులో రూ.25 లక్షలు విలువ చేసే 49 ప్యాకెట్లు(క్వింటా) గంజాయి బయటపడింది. పోలీసులు వెంటనే కారులోని ముగ్గురు వ్యక్తులను అదుపులోకి తీసుకుని, గంజాయిని, కారుని సీజ్ చేశారు. వీరిని కర్ణాటకకు చెందిన పవన్‌చౌహాన్, నెహ్రూరాథోడ్, హైదరాబాద్‌లోని నారాయణ్‌ఖేడ్‌కి చెందిన మేగావత్ శ్రీకాంత్‌గా గుర్తించారు. కోర్టులో హాజరుపరిచారు.

యోగా పోటీల్లో ప్రతిభ

కొత్తగూడెం సింగరేణి, ఫిబ్రవరి 9 : ఇండియన్ యోగా స్కూల్ ఆధ్వర్యంలో జరిగిన జాతీయస్థాయి యోగా పోటీల్లో పతకాలు సాధించిన విద్యార్థులను సింగరేణి జీఎం పర్సనల్ బసవయ్య అభినందించారు. ఈ నెల 4వ తేదీన బెల్లంపల్లిలో నిర్వహించిన పోటీల్లో పతకాలు సాధించిన విద్యార్థులను జీఎం తన ఛాంబర్‌లో శుక్రవారం అభినందించారు. సేవా సమితి ద్వారా శిక్షణ పొందిన శ్రీ చైతన్య భారతి స్కూల్ రామవరం, త్రివేణి, మాస్టర్ ఈకే, శారద విద్యాలయాల్లో చదువుతున్న విద్యార్థులు పతకాలు సాధించారు. కార్యక్రమంలో డీవైపీఎంలు సుశీల్‌కుమార్, జీకే కిరణ్‌కుమార్, ఇన్‌చార్జి వెల్ఫేర్ పీఏ ప్రభాకర్, యోగా గురువు గుమలాపురం సత్యనారాయణ, చైతన్య భారతి స్కూల్ ప్రిన్సిపాల్ ఆదిలక్ష్మి, పీఈటీ టీచర్ లక్ష్మి పాల్గొన్నారు.

దరఖాస్తుల పరిశీలన

చుంచుపల్లి, ఫిబ్రవరి 9 : ప్రజాపాలన ఆరు గ్యారెంటీల్లో రూ.500లకే గ్యాస్‌బండ కోసం దరఖాస్తు చేసుకున్న లబ్ధిదారుల ఇంటింటికీ వెళ్లి సర్వే చేస్తున్నారు. దీనిలో భాగంగా శుక్రవారం విద్యానగర్‌కాలనీ, ఎన్‌కేనగర్ పంచాయతీల్లో జరుగుతున్న సర్వేను ఆర్డీవో శిరీష తనిఖీ చేశారు. ఎంపీవో గుంటి సత్యనారాయణ, కార్యదర్శులు భూమిక, బొంతు బాబూరావు పాల్గొన్నారు.

పరికరాల కొనుగోలుకు సాయం

జూలూరుపాడు, ఫిబ్రవరి 9: స్థానిక ప్రభుత్వ ఆసుపత్రిలో డెంటల్ పరికరాల కొనుగోలుకు నిమిత్తం సహకార సంఘం అధ్యక్షుడు లేళ్ల వెంకటరెడ్డి రూ.15 వేలు అందజేశారు. దీనిని శుక్రవారం వైద్యుడు రాఖేష్ స్వీకరించారు.

యువకుడి దారుణ హత్య

సారపాక, ఫిబ్రవరి 9: పాత కక్షల నేపథ్యంలో ఓ వ్యక్తి దారుణహత్యకు గురైన సంఘటన భద్రాద్రి జిల్లా బూర్గంపహాడ్ మండలం మోతే పట్టీనగర్‌లో జరిగింది. బూర్గంపహాడ్ ఎస్సై రాజ్‌కుమార్ తెలిపిన వివరాల ప్రకారం.. సారపాకకు చెందిన గజ్జల ప్రవీణ్‌కుమార్ అలియాస్ గజా (23)కు ఇదే గ్రామానికి చెందిన సతీశ్, అఖిల్, జేమ్స్, లక్కీకి పాతకక్షలు ఉన్నాయి. ఇదే విషయమై రెండు వర్గాల మధ్య గొడవలు జరుగుతున్నాయి. గజాను ఎలాగైనా మట్టుపెట్టాలని నిర్ణయించుకున్న సతీశ్, అఖిల్, జేమ్స్, లక్కీ పలథకం రచించారు. గజా శుక్రవారం మోతే పట్టీనగర్‌లోని బంధువుల ఇంటికి వెళ్తున్నాడని సమాచారం అందుకుని అక్కడ కాపుకాశారు. గ్రామంలోని ప్రధాన సెంటర్‌లో గజాపై కర్రలతో దాడి చేసి హతమార్చారు. అనంతరం అక్కడి నుంచి పరారయ్యారు. సమాచారం అందుకున్న భద్రాచలం సీఐ నాగరాజురెడ్డి, ఎస్సై రాజ్‌కుమార్ గ్రామానికి వచ్చి ఘటనా స్థలాన్ని పరిశీలించారు. ఘటనపై గ్రామస్తులను విచారించారు. మృతుడి తల్లి ఫిర్యాదు మేరకు పోలీసులు కేసు నమోదు చేశారు. నిందితులను పట్టుకునేందుకు గాలింపు చర్యలు ప్రారంభించారు. మృతుడు గజాపై గతంలో పలు పోలీస్‌స్టేషన్లలో చోరీ, దోమ్మీ వంటి కేసులు ఉన్నాయని, గజాను పాత కక్షల నేపథ్యంలోనే ప్రత్యర్థులు మట్టుపెట్టి ఉంటారని పోలీసులు భావిస్తున్నారు. కాగా మృతుడికి భార్య, కుమార్తె ఉన్నారు.

గుర్తు తెలియని వాహనం ఢీకొని యువకుడు మృతి

టేకులపల్లి, ఫిబ్రవరి 9 : ద్విచక్రవాహనంపై వెళ్తున్న వ్యక్తిని గుర్తుతెలియని వాహనం ఢీకొని మృతిచెందిన సంఘటన మండలంలో గురువారం రాత్రి చోటుచేసుకున్నది. ఎస్సై గన్‌రెడ్డి రమణారెడ్డి తెలిపిన వివరాల ప్రకారం.. ములకలపల్లి మండలం మూకమామిడి గ్రామానికి చెందిన కొప్పుల మారేశ్(27) అనే వ్యక్తి గురువారం రాత్రి స్కూటీపై పాల్వంచ మీదుగా ఇల్లెందులోని తన అత్తగారింటికి వెళ్తుండగా టేకులపల్లి సమీపంలో గుర్తు తెలియని వాహనం ఢీకొని అక్కడికక్కడే మృతిచెందినట్లు తెలిపారు. మృతుడు రోజువారీ కూలీ పనిచేస్తూ జీవనం సాగిస్తున్నాడు. అతని భార్య ప్రవళిక ఫిర్యాదు మేరకు కేసు నమోదు చేసి దర్యాప్తు చేస్తున్నట్లు ఎస్సై తెలిపాడు.

కాలువలో పడి వ్యక్తి..

పర్ణశాల, ఫిబ్రవరి 9: ప్రమాదవశాత్తు కాలువలో పడి ఓ వ్యక్తి మృతిచెందిన ఘటన గౌరారంలో వెలుగు చూసింది. పోలీసులు తెలపిన వివరాల ప్రకారం.. అడవి రామవరానికి చెందిన నూపా రామకృష్ణ (33) గురువారం గౌరారంలో బంధువుల ఇంట్లో జరిగిన దశదిన కర్మకు ద్విచక్రవాహనంపై వచ్చాడు. అక్కడ బంధుమిత్రులతో కలిసి మద్యం తాగి సాయంత్రం తిరుగు ప్రయాణమయ్యాడు. వాహనం అడవిరామవరం శివారులో అదుపు తప్పి కాలువలో పడింది. రామకృష్ణ తీవ్ర గాయాలపాలై మృతిచెందాడు. శుక్రవారం ఉదయం గ్రామస్తులు కాలువలో రామకృష్ణ మృతదేహాన్ని గుర్తించారు. మృతుడి భార్య ఫిర్యాదుతో ఎస్సై గణేష్ కేసు నమోదు చేసి విచారిస్తున్నారు.

లారీ డ్రైవర్ అదృశ్యం

పాల్వంచ రూరల్, ఫిబ్రవరి 9: జగన్నాథపురానికి చెందిన లారీడ్రైవర్ జాటోతు దాము ఈ నెల 2న ఇంట్లో నుంచి వెళ్లి తిరిగి రాలేదు. కుటుంబ సభ్యులు దాము కోసం గాలించినప్పటికీ ప్రయోజనం లేకపోయింది. దీంతో వారు శుక్రవారం పాల్వంచ రూరల్ పోలీస్ స్టేషన్‌లో ఫిర్యాదు చేశారు. మిస్సింగ్ కేసు నమోదైంది.

డ్యాన్స్ పోటీల్లో పాల్వంచ విద్యార్థుల సత్తా

బహుమతిని అందుకుంటున్న పాల్వంచ కళాకారులు

పాల్వంచ, ఫిబ్రవరి 9 : హైదరాబాద్‌లో స్వర విహార ఆర్ట్స్ అండ్ కల్చరల్ వేడుకల్లో జరిగిన డ్యాన్స్ పోటీల్లో పాల్వంచ విద్యార్థులు సత్తాచాటారు. పాల్వంచ నుంచి జై సంతోషిమాత నాట్య నిలయం నాట్య గురువు వరలక్ష్మి ఆధ్వర్యంలో వెళ్లిన బృందంలో రక్షా ఆస్పత్రి గణేశ్ కుమార్తె రుచిత శ్రీరక్ష అవార్డును సాధించింది. ఈ అవార్డును నిర్వాహకులు మధురాజన్, ప్రముఖ సినీ హాస్యనటుడు బాబుమోహన్ అందించారు.

మూడు ఇసుక ట్రాక్టర్లు పట్టివేత

సారపాక, ఫిబ్రవరి 9: సారపాక గోదావరి బ్రిడ్జి కింద ఇసుక లోడ్‌తో ఉన్న మూడు ట్రాక్టర్లను బూర్గంపహాడ్ పోలీసులు పట్టుకున్నారు. పోలీసులు తెలిపిన వివరాల ప్రకారం.. గోదావరి నుంచి శుక్రవారం అక్రమంగా ఇసుక తరలుతున్నదని సమాచారం అందుకున్న ఎస్సై రాజ్‌కుమార్ పోలీస్ సిబ్బందితో కలిసి ఘటనా స్థలానికి వెళ్లారు. అక్కడ ఇసుక లోడ్‌తో సిద్ధంగా ఉన్న మూడు ట్రాక్టర్లను స్వాధీనం చేసుకుని పోలీస్‌స్టేషన్‌కు తరలించారు. ట్రాక్టర్ యజమానులపై కేసు నమోదు చేసి దర్యాప్తు చేస్తున్నారు.

పరిశుభ్రత పాటించాలి

అశ్వారావుపేట రూరల్, ఫిబ్రవరి 9: గ్రామస్తులందరూ పరిసరాల పరిశుభ్రతను పాటించాలని తహసీల్దార్ కృష్ణ ప్రసాద్ సూచించారు. పారిశుధ్య వారోత్సవాల్లో భాగంగా మండలంలోని అన్ని గ్రామాల్లోనూ శుక్రవారం డ్రైడే ఫ్రైడే కార్యక్రమాన్ని నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయా గ్రామాల్లో ప్రజల భాగస్వామ్యంతో ప్రత్యేకాధికారుల పారిశుధ్య పనులు చేపట్టారు. తహసీల్దార్ మాట్లాడుతూ.. ప్రతి ఒక్కరూ తమ పరిసరాలను పరిశుభ్రంగా ఉంచుకోవాలని సూచించారు. ఎంపీడీవో శ్రీనివాసరావు, ఎంపీవో సీతారామరాజు, ఇతర అధికారులు డాక్టర్ స్వప్న, కృష్ణ, నవీన్ తదితరులు పాల్గొన్నారు.

సింగరేణి క్వార్టర్ కేటాయించాలి

కొత్తగూడెం సింగరేణి, ఫిబ్రవరి 9 : 1969 ప్రత్యేక తెలంగాణ ఉద్యమకారుల సమితి కార్యాలయం కోసం సింగరేణిలోని ఖాళీ క్వార్టర్‌ను కేటాయించాలని ఆ సంఘం నాయకులు కోరారు. శుక్రవారం హెడ్డాఫీస్ ఎదుట నిరసన తెలిపారు. జీఎం పర్సనల్(వెల్ఫేర్ అండ్ ఆర్‌సీ) బసవయ్యను కలిసి వినతిపత్రం అందించారు. జీఎం సానుకూలంగా స్పందించారు. నాయకులు మాథ్యూస్, వంగా వెంకట్, క్రిస్టోఫర్, జయరాజు, లక్ష్మీ నారాయణ, గౌస్, రాజయ్య పాల్గొన్నారు.

పోలేరమ్మకు పూజలు

అశ్వారావుపేట రూరల్, ఫిబ్రవరి 9: మండలంలోని నారంవారిగూడెం కాలనీలో ఉన్న పోలేరమ్మ దేవాలయంలో భక్తులు శుక్రవారం ప్రత్యేక పూజలు చేశారు. ప్రతి అమావాస్యకూ ఈ ఆలయాన్ని దర్శించుకుని భక్తిశ్రద్ధలతో పూజలు చేయడం ఆనవాయితీ. దీంతో తమ ఆచారం ప్రకారం భక్తులు అధిక సంఖ్యలో వచ్చి శుక్రవారం ఉదయం ఆలయ తలుపులు తెరిచి మొక్కుబడులు చెల్లించుకున్నారు. వివిధ ప్రాంతాల నుంచి వచ్చిన భక్తులకు శ్రీనివాసపురం గ్రామానికి చెందిన మదాసు దుర్గారావు, శాంతమ్మ దంపతులు అన్నదాన కార్యక్రమం నిర్వహించారు. ఆలయ నిర్వాహకులు గేదల విష్ణు, సరోజినీ, గేదల సురేశ్, ఆనంద్ పాల్గొన్నారు.

మహాసభలను జయప్రదం చేయాలి

ఇల్లెందు, ఫిబ్రవరి 9 : ఖమ్మం నగరంలో వచ్చే నెల 3,4,5 తేదీలలో నిర్వహించే సీపీఐ(ఎంఎల్) మాస్‌లైన్ యూనిటీ మహాసభలను విజయవంతం చేయాలని మాజీ ఎమ్మెల్యే గుమ్మడి నర్సయ్య పిలుపునిచ్చారు. శుక్రవారం ఆ పార్టీ కార్యాలయంలో మహాసభల పోస్టర్లను ఆయన ఆవిష్కరించారు. నాయకులు మాచర్ల సత్యం, వెంకన్న, యాకుబ్ షావలి, పృథ్వీ, గురునాథం తదితరులున్నారు.

వేధింపుల కేసు నమోదు

అశ్వారావుపేట, ఫిబ్రవరి 9: అదనపు కట్నం కోసం వేధింపులకు పాల్పడుతున్న వ్యక్తులపై శుక్రవారం పోలీసులు కేసు నమోదు చేశారు. పట్టణంలోని పేరాయిగూడెం గ్రామ పంచాయతీకి చెందిన తగరం అనంతదేవీకి ఇదే గ్రామానికి చెందిన వినోద్ కుమార్‌తో మూడేళ్ల క్రితం వివాహమైంది. కొంతకాలం అనంతరం భర్త వినోద్ కుమార్, మామ సత్యనారాయణ, అత్తయ్య వెంకటరమణలు అదనపు కట్నం కోసం శారీరకంగా, మానసికంగా వేధింపులకు గురి చేస్తున్నారు. ఆమె ఫిర్యాదుతో ఎస్సై శ్రీకాంత్ కేసు నమోదు చేశారు.

రేపు గురుకుల ఐదోతరగతి ప్రవేశ పరీక్ష

దమ్మపేట, ఫిబ్రవరి 9: తెలంగాణ గురుకులం ప్రవేశ పరీక్ష (v tg cet 2024)ను ఈ నెల 11న నిర్వహించనున్నట్లు దమ్మపేట గిరిజన బాలుర గురుకులం ప్రిన్సిపాల్ జానునాయక్ శుక్రవారం ఒక ప్రకటనలో తెలిపారు. ఇప్పటికే దరఖాస్తు చేసుకున్న వారు ఆన్‌లైన్ హాల్‌టికెట్, పరీక్ష ప్యాడ్, ఆధార్ కార్డుతో హాజరు కావాలని సూచించారు. అదనపు వివరాల కోసం 9490957275, 9440767416, 85220784110 నెంబర్లలో సంప్రదించాలని కోరారు.

ఉత్తమ ఫలితాలు సాధించాలి

పినపాక, ఫిబ్రవరి 9: పదో తరగతి విద్యార్థులు నూరుశాతం ఉత్తీర్ణత సాధించే విధంగా ఉపాధ్యాయులు కృషి చేయాలని జిల్లా విద్యాశాఖ అధికారి వెంకటేశ్వరచారి సూచించారు. శుక్రవారం ఆయన జానంపేట జిల్లాపరిషత్ హైస్కూల్‌ను సందర్శించారు. పదోతరగతి పబ్లిక్ పరీక్షలపై ఉపాధ్యాయులకు సలహాలు సూచనలిచ్చారు. వెనుకబడిన విద్యార్థులపై ప్రత్యేక శ్రద్ధ వహించాలన్నారు.

ఎస్పీని కలిసిన ఏరియా జీఎం

ఇల్లెందు రూరల్, ఫిబ్రవరి 9 : జిల్లా ఎస్పీ బి.రోహిత్ రాజును ఇల్లెందు ఏరియా జీఎం జాన్ ఆనంద్ మర్యాదపూర్వకంగా కలిశారు. శుక్రవారం కొత్తగూడెంలోని ఎస్పీ కార్యాలయంలో ఆయనకు పుష్పగుచ్ఛం అందజేసి శాలువాతో ఘనంగా సత్కరించారు. అనంతరం జీఎం ఎస్పీకి ఏరియాలోని గనుల వివరాలను, రోజువారీ ఉత్పత్తి గురించి తెలియజేశారు. ఈ నెల 15న కోయగూడెంలోని ప్రాజెక్ట్ ఆఫీస్ వార్షిక ఉత్పత్తి 2.0 నుంచి 3.0 మిలియన్ టన్నులను పెంచిన వివరాలపై తెలిపారు. దీనిపై పర్యావరణ అటవీ వాతావరణ మార్పు మంత్రి శాఖ నుంచి అనుమతి ప్రజాభిప్రాయ సేకరణ సభ గురించి చర్చించారు. ఈ కార్యక్రమంలో ఎస్ఓటు జీఎం మల్లారపు మల్లయ్య, అధికారులు అంజిరెడ్డి, కిషోర్, రతన్ పాల్గొన్నారు.

సాదాసీదాగా సర్వసభ్య సమావేశం

పినపాక, ఫిబ్రవరి9: మండల కేంద్రంలోని మండల పరిషత్ కార్యాలయంలో శుక్రవార